నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

శుక్రవారం 13 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 13, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 12



మహబూబాబాద్‌లోని ఈవీఎం గోదామును పరిశీలిస్తున్న కలెక్టర్ శశాంక

- సెక్టోరియల్ అధికారుల నియామకం, కలెక్టరేట్‌లో శిక్షణ
- ఎన్నికల విధులకు 3,500 మంది ఉద్యోగుల గుర్తింపు
- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా
- చెక్ పోస్టుల ఏర్పాటు.., తనిఖీ ముమ్మరం
- రాజకీయ పార్టీలతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం
- ఎన్నికల నియమావళిపై అవగాహన
- ఓటర్లు 6,47,649 మంది.. ఓటు హక్కు నమోదుకు 30వరకు అవకాశం

2

*పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్న జిల్లా యంత్రాంగం*

# ఎన్నికలకు సన్నాహాలు

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నది. జిల్లాలో మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలు పూర్తి స్థాయిలో ఉండగా, పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో తొర్రూరు, పెద్దవంగర, ములుగు నియోజకవర్గంలో కొత్తగూడ, గంగారం, ఇల్లందు నియోజకవర్గంలో బయ్యారం, గార్ల మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో పోలింగ్ నిర్వహణకు అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. కోడ్ అమలులోకి రావడంతో పోలీస్ యంత్రాంగం జిల్లావ్యాప్తంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నది. జిల్లా ఎన్నికల అధికారి శశాంక సెక్టోరియల్ అధికారులను నియమించి కలెక్టరేట్ శిక్షణ ఇప్పిస్తున్నారు. ఎన్నికల విధుల కోసం మొత్తంగా 3500 మంది ఉద్యోగులను గుర్తించారు. వీరందరికీ విడుతల వారీగా త్వరలోనే శిక్షణ ఇవ్వనున్నారు. దీంతోపాటు ఇప్పటికే పలు దఫాలుగా అధికారులు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి, ఎన్నికల నియమావళిని వివరించారు. ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరారు. జిల్లాలో ఓటర్లు 6,47,649 మంది ఉండగా, కొత్త ఓటర్ల నమోదుకు ఈ నెల 30 వరకు అవకాశం ఇచ్చారు. *-మహబూబాబాద్, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ)*



కలెక్టరేట్‌లో ఈవీఎంలపై రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పిస్తున్న అడిషనల్ కలెక్టర్ డేవిడ్



జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం



మరిపెడలో జరిగిన సమావేశంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

# రానున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే..

*హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆరే..*

- ఢిల్లీ గులాంలు మనకు అక్కరలేదు..
- మతతత్వ బీజేపీకి తెలంగాణలో స్థానం లేదు..
- కాంగ్రెస్ అవసరమే లేదు
- డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

8

రాష్ట్రంలో రానున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలువబోతున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ స్పష్టం చేశారు. గురువారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన డోర్నకల్ నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన అసెంబ్లీ ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రానున్న ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అసంతృప్తులు, సీనియర్లను సమన్వయం చేసుకుంటూ ముందుకుసాగాలని ఎమ్మెల్యే రెడ్యా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్, మత్స్యకారులు, గొల్ల కురుమలు, దళిత బంధు, బీసీ, మైనార్టీ సంక్షేమాన్ని లబ్ధిదారులకు వివరించాలన్నారు. సోషల్ మీడియా ఇన్‌చార్జిలు చురుగ్గా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో మతతత్వ బీజేపీకి స్థానం లేదని.. అసమర్థ కాంగ్రెస్ అవసరం లేదన్నారు. *-మరిపెడ, అక్టోబర్ 12*



ఇనుగుర్తి: బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

# బీఆర్‌ఎస్ పాలనలో ప్రతి గడపకూ సంక్షేమం

- అభివృద్ధిలో దేశానికే దిక్సూచి తెలంగాణ
- పార్టీలో చేరిన వారికి భవిష్యత్‌లో సముచిస్థానం
- మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- బీజేపీ, కాంగ్రెస్ నుంచి పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరిన యువత

8లో

# బీఆర్‌ఎస్ సారథులు

## నియోజకవర్గాలకు ఇన్‌చార్జిల నియామకం

- మొదటి విడత జాబితాను ప్రకటించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మహబూబాబాద్‌కు మంత్రి సత్యవతి రాథోడ్, ములుగుకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఇల్లందుకు ఎంపీ వద్దిరాజు *-వివరాలు 7లో*



మంత్రి సత్యవతిరాథోడ్



ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



ఎమ్మెల్సీ పోచంపల్లి